

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 26- 06 - 2025

4 పేజీలు




# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్..

## – ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి
## – రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ
## – సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ జూన్ 25 మనం ప్రతినిధి :** విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయీచేయీ కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమర్జెన్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.





**చీకటి రోజులు రాకూడదని గొంతెత్తుదాం: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయీచేయీ కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమర్జెన్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్యవాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖరబాబు అన్నారు.

**ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు: రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు**

రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# కేంద్రమంత్రి, పవన్ కళ్యాణ్ ల పర్యటన ఏర్పాట్లు పరిశీలన

## మంత్రి కందుల దుర్గేష్


**మనం న్యూస్:** అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, ఆధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ల అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా ప్రజలు ఎంతో పోరాట పటిమ సాధించుకొని అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం గోదావరి జిల్లా కే కాక కడియం లంక, హెవలాక్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనుసంధానిస్తూ బ్రిడ్జి లంక పైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కడియాపు లంక నర్సరీలను ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దటం జరుగుతుందని అన్నారు. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి డిపిఆర్ నివేదిక తయారు చేసుకొని కేంద్ర మంత్రివర్యులు గజేంద్ర సింగ్ షెకావత్ అనుమతితో సుమారు రూ.94 కోట్ల 44 లక్షల నిధుల అంచన వ్యయం తో అఖండ గోదావరి ప్రాజెక్ట్, గోదావరి పరివాహక ప్రాంతాల అభివృద్ధి కి శ్రీకారం చుట్టటం జరిగిందని ఆయన అన్నారు. ఎంతోమంది ఆలోచనలు, ఆచరణలు అంది పుచ్చుకొని కార్యరూపం దాల్చిందని అన్నారు. జూన్ 26వ తేదీ అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందదరేశ్వరి ఆధ్వర్యంలో సంయుక్తంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు . అనంతరం బొమ్మూరు సెంటర్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అకాడమీ కి కూడా శంకుస్థాపన చేస్తారు. ఇది పూర్తిగా ప్రజల సంక్షేమ కార్యక్రమం అని ఆయన అన్నారు.





రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ అయిన అఖండ గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు నేడు కూటమి ప్రభుత్వం ద్వారా సహకారం అవుతుందని తెలిపారు. హెవెలాక్ బ్రిడ్జి పునర్నిర్మాణం, పుష్కర గట్ల అభివృద్ధి అన్ని రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయడమే కాకుండా , భవిష్యత్తులో టూరిజం హబ్ గా రూపుదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, పూనుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్టుని అమలు చేయటం గోదావరి జిల్లా ప్రజలకి ఎంతో ఆనందాన్ని ఇస్తున్న విషయం అన్నారు. టూరిజం హబ్ గా అభివృద్ధి అనంతరం అనేక ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. పర్యటక రంగంలో తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలను అనుసంధానం చేయు నిర్మాణానికి పూనుకున్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఔన్నత్యానికి ఈ సందర్భం నిదర్శనమని ఆయన అన్నారు. టెక్నాలజీ పరంగా అన్ని జాగ్రత్తలు తోనే ప్రాజెక్టు నిర్మాణం పట్టిష్టంగా పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. నగరంలో మురికి నీరు కలుషితం కాకుండా అమృత సరోవర్ అనే పథకంతో మూడు కోట్ల రూపాయలతో ప్రాజెక్టు చేపట్ట వలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, రెవెన్యూ, పోలీసు, ఆర్ ఎమ్ సి, పర్యాటక, తదితర శాఖల అధికారులతో కూడి పరిశీలించారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉయ్యాల సేవ



**భీమవరం, జూన్ 26,మనం బ్యూరో** : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జేష్ఠమాస జాతర మహోత్యవాలు ఆఖరి రోజు గాను శ్రీ అమ్మవారి ఉయ్యాల సేవ కార్యక్రమం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి పుట్టింటి , అత్తింటి వారు అల్లూరి, మెంటే వంశస్తులుచే ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ పాల్గొన్నారు.

# మావుల్లమ్మ సంబర మహోత్సవాలలో వూటుకూరి సుబ్రహ్మణ్యం

**అమలాపురం జూన్ 25 మనం ప్రతినిధి:** ప. గో జిల్లా మార్టేరు పట్టణం లో వెలసి వున్న శ్రీశ్రీశ్రీ మావుల్లమ్మ సంబర మహోత్సవాలకు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యం గౌరవాధ్యక్షులు మచ్చా నిరంజన్ ప. గో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వట్టం గణేష్ , రాష్ట్ర సంఘం కోశాధికారి శ్రీ కొండపల్లి పరమేశ్వర రావు , కార్యదర్శులు బల్ల వెంకటేశ్వర రావు అల్లంకి నాగేశ్వరావు చేనేత విభాగం అధ్యక్షులు పిచ్చుక శ్యామ్ అమ్మవారు సంబరాలు కార్యక్రమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ పెద్దలు మా రొబ్బి భాస్కర్ రావు అల్లాడ కుమారస్వామి లు వచ్చిన పెద్దలకు ఆహ్వానం పలికారు.



# అన్నా క్యాంటీన్లో కలుషిత మంచినీరు బెంబేలెక్కిపోతున్న వినియోగదారు






**గొల్లప్రోలు, జూన్ 25 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్లో 5 రూపాయలకే భోజన పథకాన్నిరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకం గా. అమలపరుస్తుఒక్కొక్క అన్న క్యాంటీన్లలోఎంతోమంది అన్నాదుల కు.ఉదయం5 రూ.3ఇడ్లీ సాంబార్ మధ్యాహ్నం5 రూ.400. గ్రాముల వైట్ రైస్ 2 కూరలు సాంబార్ తో పేదప్రజల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్ ఏర్పాటుపై ప్రజలుకూటమి ప్రభుత్వం పేదలకు5 సంవత్సరాల పాటు ఆకలి తీర్చేఒకవరం ప్రసాదించిందని గొల్లప్రోలు మండలం ప్రజలు కూటమి ప్రభుత్వం సేవల పైసుపరిపా లన పైహర్షం వ్యక్తపుచ్చుతున్నారు. వివ రాల్లోకి వెళితే పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలు పట్టణ పరిధి అన్నా క్యాంటీన్లో కలుషిత మంచి నీరుతో వినియోగదారులకు తప్పని. ఇక్కట్లు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం రాత్రి6 రకాల ఐటమ్లతో భోజనం అంద జేస్తున్న సంగతి తెలిసిందే గొల్లప్రోలుఅన్నక్యాంటీన్ నిర్వాహకులు అన్నాదులకు సురక్షిత మంచినీరు కూడా అందివ్వాలని సంబంధిత శాఖ అధికారులను అన్నా క్యాంటీన్ నిర్వహులను ప్రజల కోరారు. దీనిపై అన్నా క్యాంటీన్లో బుధవారం మనం జాతీయ తెలుగు దినపత్రిక కొలషిత మంచినీటిపై ప్రశ్నించగా. గొల్లప్రోలు అన్నక్యాంటీన్లో పనిచేస్తున్నచిరు ఉద్యోగులు.గొల్లప్రో లు.అన్న క్యాంటీన్ కి.గొల్లప్రోలు నగర పంచాయతీ రాయవరం రోడ్డు వాటర్ ప్లాంట్ నుండి సప్లై అవుతున్నకుళా యి నీళ్లు అందిస్తున్నామని అక్కడ పనిచేస్తున్న నిర్వాహకులు తెలిపారు.. ఇక్కడ గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది ఇప్పటికే గొల్లప్రోలు నగర పంచాయతీ ప్రజలు అధికారులు త్రాగునీటి సప్లై ఇప్పటికే ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నారు ప్రజలకు కుళాయిలు ఒద్వారా విడుదల చేస్తున్న త్రాగునీరు రంగు మారిన కలుషిత మంచినళ్ళను గడచిన10 నెలలనుండి గొల్లప్రోలు ప్రజలు త్రాగునీటికి వినియోగించేందుకు ఇష్టపడటంలేదు అన్నది తెలిసిందే అవే కలుషిత నీళ్లు అన్నాక్యాంటీన్లకు సప్లై చేయడంపై ఇక్కడ వినియోగదా రులు ఆందోళన చెందుతున్నారు దీనిపై జిల్లా అధికారులు ప్రజలకు సురక్షిత మంచినీరు అందించేలా చర్యలు చేపట్టాలని గొల్లప్రోలు అన్న క్యాంటీన్ వినియోగదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# గొల్లప్రోలులో విచ్చలవిడిగా అనధికార లేవట్లు

### -అక్రమార్కులకు షాడో తహసిల్దార్ అండదండలు

### -రెచ్చిపోతున్నారు రియాల్టర్లు



**గొల్లప్రోలు, జూన్ 25 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో అనధికార లేవట్లు విచ్చలవిడిగా సాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నారు.పట్టణ శివారు తాటిపర్తి రోడ్ లో పంట పొలాలను ఫిలింగ్ చేస్తు రియాల్టర్లు వెంచర్లు వేస్తున్న స్థానిక రెవెన్యూ,మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఖరీదైన పంట పొలాలను రైతుల వద్ద కారు చౌకగా కొనుగోలు చేసి నిబంధనకు విరుద్ధంగా పర్మిషన్ లేని గ్రావెల్ తో ఫిల్లింగ్ చేస్తున్నట్లు పలువురు తెలిపారు.లేఔట్ లు ఏర్పాటు చేసి నివాస స్థలాలుగా అధిక రేట్లకు ప్రజలకు విక్రయిస్తుండగా మరి కొంత మంది ఇండస్ట్రీస్,గోడౌన్లు నిర్మిస్తున్నారు. రియాల్టర్లకు కొంతమంది అధికారులు సహకరిస్తుండడంతో అక్రమ వెంచర్ల నిర్మాణాలు యదేచ్చగా సాగుతున్నాయి.స్థానిక రెవెన్యూ కార్యాలయంలో షాడో ఎమ్మార్వోగా పని చేస్తున్న ఒక అధికారి రియాల్టర్లకు కొమ్ము కాస్తుండడంతో అనధికార లేఔట్ లు జోరుగా సాగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.గడచిన సంవత్సర కాలంగా షాడో కార్యాలయంలో లోపాయికార పనులన్నీ చక్కబెడుతూ చక్రం తిప్పుతున్నాడు. తహసిల్దార్ సత్యనారాయణ పెద్దగా పట్టించుకోక పోవడం,ఈ నెలాఖరున పదవి విరమణ చేస్తున్నడంతో పనులన్నీ షాడో తన భుజస్కందాలపై వేసుకుని సీక్రెట్ గా వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు తెలియ వచ్చింది.ఇటీవల ఇతగాడు మండల పరిధి చేబ్రోలు బైపాస్ రోడ్డులో అక్రమ లేఔట్ ఏర్పాటు చేసిన యజమాని వద్ద లక్ష రూపాయలు సొమ్ము తీసుకుని సదరు స్థలంలో కొబ్బరి మొక్కలు వేయించినట్లు వినికిడి.సుమారు 15 రోజుల క్రితం సదర షాడో ఎమ్మార్వో గొల్లప్రోలు పిఠాపురం మధ్య అక్రమార్కుల వద్ద లంచంగా డబ్బు తీసుకున్నట్లు రెవెన్యూ సిబ్బంది నుండే గుసగుసలు వినిపిస్తున్నాయి.తక్షణం జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గొల్లప్రోలు పట్టణ మండల పరిధిలో జరుగుతున్న అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అలాగే లంచాలకు అలవాటు పడి కొంతమంది వీఆర్వోలను అడ్డుపెట్టుకొని ప్రజలను జలగల్లా పీడించుకుని తింటున్న షాడో కదలికలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఇంటర్నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా రావులపాలెం టౌన్ సి.ఐ, కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ.ల భాగస్వామ్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.






**రావులపాలెం జూన్ 25 మనం న్యూస్ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అబ్యూస్, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం టి.ఎస్.ఎన్.బి ఫంక్షన్ హాల్ నందు మాదక ద్రవ్యాలపై రావులపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సి.ఐ శేఖర్‌బాబు, కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ కాత్యాయని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ సి.ఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నాయని అభంశుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్ కు బానిస అవుతున్నారన్నారు. ఈ ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు నేటి నుంచే పోరాటం మొదలు పెట్టాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎక్సైజ్ సి.ఐ కాత్యాయిని మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా కూడా యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అంతా కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన పెంచాలని అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్యపరమైన, మానసికపరమైన నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సే నో టూ డ్రగ్స్ వంటి నినాదాలతో మాదక ద్రవ్యాలపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమర్థత ఉన్న ప్రభుత్వాలను ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవాలి

### రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ







**పాలకొల్లు, జూన్ 26,మనం ప్రతినిధి :** గత కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి చీకటి అధ్యాయం అన్నారు.సామర్థ్యం ఉన్న ప్రభుత్వాలను ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవాలని సూచిస్తూ ఎటువంటి అవినీతిప్రయానికి 50 సం.లు పూర్తి అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశాల మేరకు పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని మాంటిస్సోరి జూనియర్ కాలేజీ, లజపతిరాయ్ పేట నందు ఏర్పాటుచేసిన సమావేశము నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ 1975 జూన్ 25 నాడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ గురించి అలాగే అప్పటి ప్రజలు స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కోల్పోయి అనుభవించిన మనోవేదనను గురించి వివరించి వివరించారు.అలాగే ప్రభుత్వాలు ప్రజల స్వాతంత్ర్యముతో పాటు స్వేచ్ఛను, హక్కులను, మనోధైర్యాలను కాపాడవలసిన అవసరం ఉందని,అలా కాపాడగలిగే సామర్థ్యం ఉన్న ప్రభుత్వాలను ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవాలని సూచిస్తూ ఎటువంటి అవినీతి మరకలు లేకుండా గత 11సం.లు గా దేశ సమగ్రతను, అఖండతను, అభివృద్ధిని పెంపొందిస్తూ ప్రపంచ దేశాలయందు భారత ప్రజల గౌరవాన్ని పెంచుతున్న భారతీయ జనతా పార్టీకి మరింత మద్దతు అందజేయవలసిందిగా కోరడమైనది. యర్రంశెట్టి పద్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్మట్ల కబర్ధి, సాయి దుర్గ రాజు, కోమటి రవి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండా ప్రసాద్, కృష్ణ వర్మ తదితర నాయకులు కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరము ఎమర్జెన్సీ బ్లాక్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ను పాకా సత్యనారాయణ ప్రారంభించగా విద్యార్థినీ విద్యార్థులు సందర్శించారు.

# ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.



**పోడూరు జూన్ 25 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలియజేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా మన ఊరు మన పితాని కార్యక్రమంలో భాగంగా మంగళవారం పండితవిల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని నేరుగా ప్రజలతో మాట్లాడి గ్రామంలో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే జగన్మోహన్ రెడ్డి లాగా 250 చొప్పున విడతల వారీగా పెన్షన్ పెంచకుండా,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3000 రూపాయల పెన్షన్ ని ఒకేసారి 1000 రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలు చేసి పెన్షన్ లబ్ధిదారులకు అందిస్తున్నారని కేవలం వృద్ధాప్య పెన్షన్ మాత్రమే కాకుండా వికలాంగులు వారి శాతాన్ని బట్టి కూడా పెన్షన్ పెంచి అందిస్తున్నామని ఇది కూటమి నాయకుల గర్వంగా చెప్పుకునే విషయమని తెలియజేశారు.ఈ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన హామీ తల్లికి వందనం ఆ హామీని కూడా ఈ జూన్ 12వ తారీకున నెరవేర్చి రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల కోట్ల రూపాయలను జగన్మోహన్ రెడ్డి మాదిరిగా కేవలం ఒక పిల్లవాడికి మాత్రమే కాకుండా ఒక తల్లికి ఎంతమంది అర్హత కలిగిన పిల్లలు ఉంటే అంతమందికి కూడా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి అందించిన ఘనత ఒక చంద్రబాబునాయుడు కి మాత్రమే దక్కిందని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా అమలు చేసి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారని ఒకవేళ అర్హత కలిగి ఎవరికైనా అందకపోతే ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.అలాగే ఈ ఆగస్టు 15వ తారీకున ఈ రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల బాగు కోరి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్నారని,అలాగే రైతుల శ్రేయస్సు కోరి అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేస్తారని తెలియజేశారు.పోడూరు మండలంలోని హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఈఓ,తదితర ప్రభుత్వ అధికారులకు పండిత విల్లూరు లో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలను జారీ చేశారు. కార్యక్రమంలో భాగంగా,పండిత విల్లూరు టిడిపి సీనియర్ నాయకులు గణపతి నీడి రాంబాబు,పోడూరు గ్రామ టిడిపి నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, రుద్రరాజు రవిరాజు, మండల జనసేన అధ్యక్షులు రావి హరీష్, ఉపాధ్యక్షులు తోలేటి వేణు,బిజెపి నాయకులతో కలిసి పితాని సత్యనారాయణ కేక్ కటింగ్ చేశారు.తదనంతరం సీసీ రోడ్డును,నూతన సొసైటీ గోడౌను పితాని చేతుల మీదగా ప్రారంభించారు.అలాగే నూతనంగా మంజూరైన ఐదు మంది పెన్షనర్లకు పెన్షన్ కాగితాలను అందించారు.కాగా ఈ కార్యక్రమానికి ఎటువంటి లోటుపాట్లు రాకుండా సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిన పంచాయతీ సీనియర్ కార్యదర్శి సిహెచ్ కె వెంకటరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ఎన్ రామనాథరెడ్డి, సొసైటీలకు సంబంధించిన జిల్లా సొసైటీ అధికారులు,మండల తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్, ఎంపీడీవో బిఎస్ఎల్ మంగాకుమారి,డిప్యూటీ ఎంపీడీవో వైభవతి, ఆచంట నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ నియంత్రణకు సహాయపడే ఆహారాలు



**గాంధీనగర్ జూన్ 25 మనం న్యూస్:** గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను నివారించడానికి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం అత్యంత కీలకం. కొలెస్ట్రాల్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. బాదం, ఓట్స్, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ఆహారాలను డైట్ లో చేర్చుకోవడం కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం వీలవుతుంది. ఆహారంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం అని న్యూఢిల్లీలోని మాక్స్ హెల్త్‌కేర్‌లో డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ పేర్కొన్నారు. బాదం, తృణధాన్యాలు, ఓట్స్, పండ్లు, వెల్లుల్లిలను రోజువారీ ఆహారంలో చేసుకోవాల్సి ఉందని, ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో ఇవి సహాయపడతాయని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమని రితికా సమద్దర్ సూచించారు.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ హాని నిరోధక తగ్గింపు మార్పు భారతదేశాన్ని అసమానంగా దెబ్బతీస్తోంది

**గాంధీనగర్ జూన్ 25 మనం న్యూస్:** పొగాకు హాని తగ్గింపుకు వ్యతిరేకంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల చేసిన విధాన మార్పు దశాబ్దాలుగా కొనసాగుతున్న విధానాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా భారతదేశం వంటి దేశాలకు అసమానంగా హాని కలిగిస్తుందని సీఏపీహెచ్ఆర్ఏ హెచ్చరించింది. ఇది పొగాకు కన్నా ఎక్కువ.. ఇది సార్వభౌమాధికారం, సైన్స్, ప్రాణాలను కాపాడటం గురించి అని సీఏపీహెచ్ఆర్ఏ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ నాన్సీ లూకాస్ నొక్కిచెప్పారు. 'భారతదేశం వెనక్కి తగ్గాలి. హాని తగ్గింపుపై ఆధారాలను విస్మరించే దాత ఆధారిత అజెండాలను తిరస్కరించాలని మేము భారత విధాన నిర్ణేతలను కోరుతున్నాము. బదులుగా, సురక్షితమైన నికోటిన్ ఉత్పత్తులను పొందేందుకు, ఆవిష్కరణలను కొనసాగించేందుకు, జీవనోపాధిని రాజీ పడకుండా ప్రజారోగ్యాన్ని రక్షించడానికి మద్దతు ఇచ్చే సైన్స్ ఆధారిత, వినియోగదారు కేంద్రీకృత విధానాలను భారతదేశం సమర్థించాలి' అని సూచించారు.

# చలించిన మానవత్వం 10,000 ఆర్థిక సహాయం




**హనుమాన్ జంక్షన్ : జూన్ 25 మనం న్యూస్ :** బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి చెందిన కండపు ప్రభాకర రావు కు ప్లేట్లెట్స్ కంటిన్యూగా ఎక్కించుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ విషయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దృష్టికి రావటంతో బుధవారం ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రభాకర రావు కు 10,000 వేల రూపాయలు మానవత ఆధ్వర్యంలో అందించారు. మానవత సంస్థ నుండి 5,000 రూపాయలు, తిరుమల పాండురంగ విఠల్ జ్ఞాపకార్థం కొయ్యలగూడెం వాసి పరసాయి మోహన్ దీప్ సి.ఏ, 5,000 వేల రూపాయలు మొత్తం 10,000 రూపాయలు ప్రభాకర్ రావుకు వైద్య ఖర్చులు నిమిత్తం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బాణాల నరసింహారావు, పాబోలు గణేష్ బాబు ,జె.వి.వి, సత్యన్నారాయణ, ఘంటా సత్యన్నారాయణ, ఘంటా ఇందిరాదేవి,వేగిరెడ్డి సూర్యనారాయణ,కొట్నాని రామచంద్రరావు,పి.వి. చలం,కూరెళ్ల సుబ్బాచారి , చెక్కా సుబ్బారావు ,బెజవాడ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న టి.ఆర్.రాజేశ్వర రావు

### యోగాంధ్ర కార్యక్రమం విజయానికి కృషి చేసినందుకు.




**ఆత్రేయపురం జూన్ 25 మనం న్యూస్ :** బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జరిగిన యోగాంధ్ర సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2025 జూన్ 16 న జరిగిన యోగాంధ్ర కార్యాలయం విజయవంతం చేసినందుకు గాను ఆత్రేయపురం మండలం తహసీల్దార్ వారు టి.ఆర్. రాజేశ్వర రావు కి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమారు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టపడిచదివి సాఫ్ట్‌వేరు ఇంజనీరు కావటమే నా లక్ష్యం



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 25(మనం న్యూస్)** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామనికి చెందిన నల్ల గోపు శామ్యూల్ రాజు ట్రిబుల్ ఐటీ లో లో సీటు ధించాడు పదవ తరగతి లో 573 మార్కులు సాధించాడు తన తల్లిదండ్రులు కూలి పనులు చేసుకొని చదివించారని తెలిపాడు భవిష్యత్తులో ఇంజనీర్ అవ్వాలని చాలా శ్రద్ధగా చదివి తన భవిష్య త్తును తీర్చిదిద్దుకుంటానని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకుంటానని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశ అన్నాడు

# మెడికల్ ఉద్యోగులు రిలే దీక్షలు




**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 25 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం ప్రాంతీయ హాస్పిటల్ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఇచ్చే కాస్త జీతాలు సమయానికి ఇవ్వక కుటుంబ అవసరాలకు అప్పులు చేయవలసి వస్తుందని ఈ చిన్న పార్టీ ఉద్యోగులకు బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని ఏ ఐ టి యు సి నాయకులు డిమాండ్ చేశారు కాంట్రాక్టర్ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తీవ్ర ఆందోళన చేస్తామని అన్నారు.

# గొల్లప్రోలులో పంట భూములు పూడ్చివేత

### పట్టించుకోని అధికారులు పెట్రేగిపోతున్నరియల్ వ్యాపారులు



**గొల్లప్రోలు, జూన్ 25, మనం న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోఇటీవల రియల్ వ్యాపారులుఎక్కడచూసినపంటభూములను ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఖరీదైన పంటపొలాలను. నివాస స్థలాలకు వెంచర్లుగా మార్చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నా రు. గొల్లప్రోలు పట్టణ శివారు జాతీయ రహదారి నుండి తాటిపర్తి వైపుజీడి పిక్కల ఫ్యాక్టరీ ఆనుకుని ఉన్న ఖరీదైన పంట పొలం కాకినాడకు చెందిన విశ్రాం తి.అధికారి ఎర్రగ్రావిల్ తో పూడ్చేస్తుంటే నిరోధించాల్సిన రెవెన్యూ మున్సిప ల్ పంచాయితీ శాఖల అధికారులు నిద్ర అవస్థలో జోగుతున్నారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నా గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో అక్రమ లే ఔట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తే మరోవైపు చందుర్తి చేబ్రో లు తాటిపర్తి గ్రామీణ ప్రాంతాలలో సైతం పచ్చని పంట భూములను లేఅవుట్లుగారియల్ వ్యాపారులు మార్పులు చేర్పులు చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు కాసులు దండుకుంటున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి ఇదిగో చూడండిభూములనుపూడ్చేస్తున్న వైనం. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు పిఠాపురంని యోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పూడ్చివేత కు. గురవుతున్న పంట పొలాలదందాను నిరోధించే దశగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సిమెంట్ బస్తాలు సహాయం చేసిన మంత్రి రామానాయుడు



**పోడూరు జూన్ 25 మనం న్యూస్ :** పోడూరు మండలం మట్టపర్రు గ్రామం పెద్దపాలెం శివారు దుర్గమ్మ తల్లి ఆలయా నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు జలవనురుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు ని కోరగా ఆయన తన తండ్రి పేరు మీద స్థాపించినటువంటి ధర్మారావు ఫౌండేషన్ ద్వారా 40 సిమెంట్ బస్తాలను నేడు ఫౌండేషన్ సభ్యుల ద్వారా కమిటీ సభ్యులకి అందజేశారు,ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీను మేడిశెట్టి కేశవ, నాయకులు యెల్లమెల్లి వెంకటరావు, కేత వెంకట హరికృష్ణ,తంగెళ్ల విష్ణు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత వినియోగంతో మరింత వేగవంతంగా సేవలు

### రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి) లకు ట్యాబ్‌లను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట జూన్ 25 మనం న్యూస్ :** ఆధునిక సాంకేతికతను వినియోగించి ప్రజలకు మరింత వేగవంతంగా సమర్థవంతమైన సేవలను అందించవచ్చునని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మెప్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా సిబ్బందికి ఉచితంగా అందజేస్తున్న ట్యాబులను ఆఫీసులో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఈ ట్యాబుల ద్వారా ఆర్పీలు తమ దైనందిన కార్యకలాపాలను సులభంగా నిర్వహించగలరనీ మరియు సమాచార సేకరణ ప్రక్రియలను వేగవంతం చేయగలరనీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెప్మా ఆర్పీల పనితీరు మెరుగుపడటమే కాకుండా, పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. టెక్నాలజీ వినియోగంతో ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ పరిపాలనలో ట్యాబ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డి. తులసి వెంకట కృష్ణారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ ,మున్సిపల్ కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు షేక్ నాజీమున్ మరియు నాయకులు పూసల పుల్లారావు, గింజుపల్లి కృష్ణ, కర్ల జోజి, నోముల రఘు, సి వో లు కవిత,వెంకట్,ప్రసాద్ మరియు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ విజేతల గాథ తో

# అపోలో హాస్పిటల్స్ కెన్-విన్ కార్యక్రమం




**కొవ్వూరు, జూన్ 25, మనం న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, రోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి అపోలో ఆసుపత్రి యాజమాన్యం' కెన్ విన్' పేరుతో ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈనెల క్యాన్సర్ విజేతల మాస ఉత్సవాన్ని ( క్యాన్సర్ సర్వైవర్స్ మంత్ )పురస్కరించుకొని " చిరునవ్వుతో క్యాన్సర్ జయించాలి" అనే లక్ష్యంతో ' కెన్ విన్ 'గ్రూప్ బుధవారం ఆరిలోవ క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అపోలో వైద్య బృందం మాట్లాడుతూ కేవలం వైద్యంతోనే కాకుండా క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల్లో వ్యాధి పట్ల అవగాహన, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతో రోగ నివారణ సులభతరం అవుతుందన్నారు. ఈ కారణంగా అపోలో క్యాన్సర్ వైద్య బృందం , క్యాన్సర్ వ్యాధిని జయించిన విజేతలతో కెన్ విన్ అనే వాట్సప్ గ్రూపును ప్రారంభించిందన్నారు. ఈ గ్రూపులో చేరిన వారు క్యాన్సర్ వ్యాధి పట్ల ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు ఉచితంగా వైద్య సలహాలు, వైద్యులతో సంప్రదింపులు జరపడం,క్యాన్సర్ విజేతల అనుభవాలను తెలుసుకోవడం వీలు పడుతుందన్నారు. ఇంతవరకు ఎవరు ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అపోలో ఆసుపత్రి ప్రారంభించడం హర్షదాయకమన్నారు. క్యాన్సర్ చికిత్సలో ఉన్నవారు, క్యాన్సర్ వ్యాధి పట్ల అనుమానితులు , క్యాన్సర్ వ్యాధి నుండి బయటపడిన వారు కూడా ఈ గ్రూపు ఉచితంగా చేరి ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చున్నారు. 'కెన్ విన్ అనే ఇంగ్లీష్ పదంలో'కెన్'పదం క్యాన్సర్ మొదట మూడు అక్షరాలను సూచిస్తుందని, అలాగే విన్ అనే పదం విజయాన్ని సూచిస్తుందని వైద్యులు వివరించారు. ఈ గ్రూపులో చేరాలనుకునేవారు క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా,నేరుగా ఆసుపత్రిని గాని, లేదా 0891-2727272,0891-2867777 ఫోన్ కి సంప్రదించాలని కోరారు. అనంతరం అపోలో క్యాన్సర్ ఆస్పత్రిలో వైద్య%శీ% పొంది క్యాన్సర్ జయించిన విజేతలు గాయత్రి కృష్ణ, రామ్మోహన్ రావు, సాత్విక్ రామ్ తమ అనుభవాలను వెల్లడించి, అపోలో ఆంకాలజీ వైద్యులు సేవలను కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో అపోలో క్యాన్సర్ ఆస్పత్రి ఆంకాలజీ వైద్యులు డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ వి ప్రదీప్, డాక్టర్ సుమన్ దాస్, యూనిట్ హెడ్ డాక్టర్ బ్రహ్మాజీ నాయుడు మాట్లాడారు.

# కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ ను నున్న కు తరలించాలని వినతి



**గాంధీనగర్ జూన్ 25 మనం న్యూస్):** పండ్ల మార్కెట్ ను నున్న మ్యాంగో మార్కెట్ ప్రాంతానికి తరలించాలని పండ్ల వ్యాపారస్తులు కోరుతున్నారు. భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ ను కలిసి పండ్ల వ్యాపారస్తులు బుధవారం వినతి పత్రం అందించారు. యాభై ఏళ్ల క్రితం ఈ పండ్ల మార్కెట్ కాళేశ్వరరావు మార్కెట్ లో కలిసి ఉండేది అప్పట్లో ఏర్పడిన రద్దీ కారణంగా ఊరి శివారు ప్రాంతమైన కేదారేశ్వరపేటకు తరలించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేదారేశ్వరపేట మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ పెరుగుతూ వస్తుంది. రోజుకి సుమారు 200 నుండి 300 వరకు లారీలు లోడింగ్ , అన్ లోడింగ్ కొరకు ఈ ప్రాంతానికి వస్తున్నాయి. బారీ వాహనాల వలన జన జీవనానికి ఆటంకం కలగడంతో పాటు దురదృష్టవశాత్తు అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. బైపాస్ కు అతి సమీపంలో 23 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉన్న నున్న మ్యాంగో మార్కెట్ ప్రాంతానికి పండ్ల మార్కెట్ ను తరలించి వ్యాపార అభివృద్ధికి సహకరించాలని పండ్ల వ్యాపారస్తులు కోరుతున్నారు. 250 మందికిపైగా వ్యాపారస్తులు ఉన్న ఈ మార్కెట్ లో 30 మంది మాత్రమే మార్కెట్ తరలింపుకు ఆసక్తి చూపకపోవడంతో మిగిలిన వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వంలో, ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవ తీసుకొని మార్కెట్ మొత్తాన్ని నున్న తరలించాలని మిగిలిన వ్యాపారస్తులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తామని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.

# ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశాలతో కొత్తపేటలో మెగా జాబ్ మేళా.

### 11 కంపెనీలు పాల్గొనగా 513 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

### 192 మంది ఎంపికవగా, ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే తనయుడు సందీప్ నియామక పత్రాలు అందజేశారు.







**కొత్తపేట జూన్ 25 మనం న్యూస్.** ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలతో కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపం నందు కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు పిలుపు మేరకు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి వారు మెగా జాబ్ మేళాలో కొత్తపేట నియోజకవర్గ చుట్టుప్రక్కల ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులు భారీగా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా నందు 11 కంపెనీలు జాబ్ మేళా నిర్వహించగా సుమారు 513 మంది పాల్గొనగా 192 మంది ఎంపికయ్యారు. వీరికి సత్యానందరావు తనయుడు బండారు కృష్ణ సందీప్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, గనిశెట్టి వీరేష్, బండారు సందీప్, బూసి జయలక్ష్మి భాస్కరావు, బీర ఇస్సాక్, యల్లమిల్లి జగన్మోహన్, ధరాణాల రామకృష్ణ, కాస సాగర్, కదలి భీమేశ్వరావు, విల్లా మారుతి, డీ.హరిశేషు, వి వసంతలక్ష్మీ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ జి రమేష్, వికాస జిల్లా మేనేజర్ కె రాజేంద్ర ప్రసాద్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏపీ ఎస్ ఎస్ డి సి స్టాఫ్, సీడ్ ఏపీ స్టాఫ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధి బాధితునికి రూ.50వేలు అందించిన వంటిపల్లి పాపారావు



**కొత్తపేట జూన్ 25 మనం న్యూస్.** మండలంలోని వాడపాలెంకు చెందిన అమలాపురపు వీరభద్రం గత కొన్నాళ్లుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. లివర్ మార్పిడి చికిత్స నిమిత్తం రూ.35లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేశారు. వీరభద్రం వైద్యఖర్చుల నిమిత్తం ఆలమూరు శ్రీమంతుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశీలి వంటిపల్లి పాపారావు రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. వీరభద్రం త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాపారావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో అమలాపురపు నితీష్, మల్లవరపు మల్లేశ్వరరావు, పసలపూడి మెహర్ బాబా, మండ ఫణీంద్ర, శ్రీను, పాండ్రకుల నాగసురేష్, అమరనాథ్, సత్యనారాయణ, గణేష్, శివాజీ, పసలపూడి వీరన్న, సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మాజీరావు, మల్లవరపు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ర్యాలీ రాఘవ పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీకి ఏబైఏళ్లు పూర్తి

### -ప్రజాస్వామ్యంపై బలవంతపు దాడి.

### -యు వెంకటేశ్వరరావు బీజేపీ మండల అధ్యక్షుడు



ఆత్రేయపురం: జూన్ 25, (మనం ప్రతినిధి) : స్వతంత్ర భారతదేశ చరిత్రలో మరువలేని చీకటి అధ్యాయంగా నిలిచిన ఎమర్జెన్సీకి నేటికి ఏబైఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా బీజేపీ ఆత్రేయపురం మండల అధ్యక్షుడు ఉమ్మిడిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1975 జూన్ 25న దేశంలో విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై బలవంతపు దాడిగా అభివర్ణించారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సిఫారసుపై, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 (1) ప్రకారం, అంతర్గత కల్లోలాన్ని ఆజ్ఞలుగా చూపుతూ అప్పటి రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ ఎమర్జెన్సీని ప్రకటించారని తెలిపారు. దీని ఫలితంగా సుమారు లక్షమంది రాజకీయ నాయకులు, సామాన్యులు అరెస్టయ్యారని ఆరోపించారు. ఎన్నికలు రద్దు, పౌర హక్కులపై ఆంక్షలు, వార్తా పత్రికలపై నిషేధాలు, నిరభ్యంతరంగా జరిగిన అరెస్టులు. ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని చిద్రం చేసిన చర్యలని విమర్శించారు. 21 నెలల పాటు దేశవ్యాప్తంగా భయభ్రాంతుల వాతావరణం నెలకొన్నదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ బాధితుల త్యాగాలను కొత్త తరం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఉండాలన్నారు. ప్రజా హక్కుల కోసం పోరాడిన వారికి ఇది ఘన నివాళిగా ఉండాలి అని వెంకటేశ్వరరావు అన్నారు.

## మాడుగుల మరియమ్మకు నివాళులర్పించిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 25 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామానికి చెందిన మాడుగుల శ్రీనివాసరావు మాతృమూర్తి మాడుగుల మరియమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు , కాశీ కిషోర్ , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు , మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు , నరసాని రాంబాబు , కుందవరపు సుబ్బారావు ,కాకర్ల లక్ష్మీ నారాయణ (చిరంజీవి), న్యాయవాది సామినేని రాము , దేవరగట్ల రాజేంద్ర, గోపి చంద్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ను రిలీజ్ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

### 28న శ్రీరాం అమ్మాణి కళాశాల లో జాబ్ మేళ



**జగ్గయ్యపేట జూన్ 25 మనం న్యూస్ :** ఈ నెల 28న పది ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా చేయడం జరుగుతుందనీ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కోరారు.ఈ జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి చేతుల మీదిగా రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, రాజు, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా కోసం శంకుస్థాపన





**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 25 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని 17వవార్డు రాజులకాలనీ నందు10లక్షలరూ వ్యయం తో మంచినీటి సరఫరా పైపులైను నిర్మాణం కొరకు నేడు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు స్థానిక కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఐఐఐటి లో సీట్లు సాధించిన భూపతిపాలెం గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు.

### వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలందించిన జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట జూన్ 25: మనం న్యూస్.** కాకినాడ జిల్లా జగ్గంపేట, స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం భూపతి పాలెం గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు జగ్గంపేట మండలంమల్లిసాల గ్రామానికి చెందిన పి తేజశ్రీ నాగుకి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్ , గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం బాల రాజేష్ కి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన పి మనోహర్ శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ క్యాంపస్ సీట్లు సాధించారు. వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా భూపతిపాలెం స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు గెలుచుకోవడం జరిగిందని వీరందరికీ 20 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ఈ విద్యా సంవత్సరంలో అనేకసార్లు భూపతిపాలెం స్కూల్ కి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు, వసతి వారి యొక్క చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) రేఖ బుల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పఠాన్ ఫిరోజ్ ఖాన్



**జగ్గయ్యపేట జూన్ 24 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పఠాన్ ఫిరోజ్ ఖాన్ నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావుల సిఫారసుతో పట్టణ పార్టీ అధ్యక్షుడిగా పఠాన్ ఫిరోజ్ ఖాన్ ను నియమించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్ ఖాన్ సతీమణి, అలానే గతంలో పటాన్ ఫిరోజ్ ఖాన్ మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులుగా పని చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమానిగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తు పార్టీలో మంచి పేరును ఫిరోజ్ ఖాన్ సాధించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా నియమించడం పట్ల ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ తనను పట్టణ పార్టీ అధ్యక్షునిగా నియమించిన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, తన నియామకానికి సిఫార్సు చేసిన జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, కు నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ,పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ పార్టీ ఉన్న తే లక్ష్యంగా ముందుకు సాగుతానని పటాన్ ఫిరోజ్ ఖాన్ తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షునిగా ఎంపికైన పటాన్ ఫిరోజ్ ఖాన్ ను పలువురు నేతలు ప్రముఖులు కార్యకర్తలు అభినందించారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండండి

### లక్కవరం ఎస్ఐ శశాంక



**జంగారెడ్డిగూడెంరూరల్ జూన్ 25(మనం న్యూస్):** లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలంతా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శశాంక సూచించారు ఆన్ లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు ఆధార్ ఏ పీ కే,ఎస్ బి ఐ ఏ పి కే , పి ఎం కిసాన్ ఏ పి కే, అని వచ్చే ఫైల్స్ ను పొరపాటున కూడా టచ్ చెయ్యవద్దన్నారు.ప్రజలు అప్రమ త్త తతో సైబర్ నేరగాళ్లు వలపన్నే మోసాలను తిప్పి కొట్టవచ్చు అని స్పష్టం చేశారు.పోలీసు వారి చెప్పే జాగ్రత్తలుసూచనలు హెచ్చరికలు పాటించాలని లక్కవరం ఎస్ఐ శశాంక అన్నారు.

## సిఆర్ఐ సోలార్ కు రూ. 210 కోట్ల విలువైన బహుళ రాష్ట్రాల ఆర్డర్లు

C.R.I. PUMPS
Pumping trust... Worldwide.

**గాంధీ నగర్ జూన్ 25 మనం న్యూస్:** సిఆర్ఐ పంప్స్ యొక్క ఒక విభాగం, పునరుత్పాదక ఇంధన ఆధారిత నీటి పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న సిఆర్ఐ సోలార్, 6,894 సౌర పంపింగ్ సిస్టమ్ సరఫరా, వ్యవస్థాపన, నెలకొల్పడం కోసం మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, పంజాబ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి రూ. 210 కోట్ల విలువైన గణనీయమైన ఆర్డర్లను సంపాదించింది. ప్రతిష్టాత్మకమైన ఈ ఆర్డర్లు భారతదేశ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పునరుత్పాదక ఇంధన, వ్యవసాయ ఉత్పాదకత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి చేయూత ఇవ్వడంలో సిఆర్ఐ యొక్క పెరుగుతున్న పాత్రను ఈ నిమగ్నతలు నొక్కి చెబుతున్నాయి.

# సర్కారు బడులు సమస్యలకు నిలయాలు...

### పాఠశాలల్లో టీచర్ల కొరత పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి సీపీఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం.దారయ్య

**కుక్కునూరు, జూన్ 25 ( మనం న్యూస్)** కుక్కునూరు ఏజెన్సీ మండలంలోని సర్కారు బడులు సమస్యలకు నిలయాలుగా మారాయని సీపీఐ పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం. దారయ్య అన్నారు.బుధవారం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మండలంలోను పలు పాఠశాలలను పరిశీలించారు. అనంతరం కుక్కునూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధానంగా సర్కారు బడుల్లో టీచర్ల కొరత తీవ్రంగా వేధిస్తుందని వెల్లడించారు.ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభంలోనే మండలంలోని పలు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు బదిలీపై వెళ్లినా తిరిగి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో విద్యాశాఖ ఎందుకు అలసత్వం వహిస్తుందని




వాపోయారు.టీచర్ల లేకపోవడంతో పిల్లల చదువులు అగమ్యగోచరంగా మారాయని వ్యక్తం చేశారు.కాగా కుక్కునూరు మండలంలో ఉన్న 41 ప్రభుత్వ పాఠశాల్లో 114 మంది టీచర్ల పోస్టులు ఉండగా రెగ్యులర్ టీచర్లు 20 మంది డిప్యుటేషన్ పై మరో 18 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 77 మంది టీచర్ల పోస్టులను తక్షణమే అధికారులు భర్తీ చేపట్టాలని కోరారు.కాగా మండలంలోని రాయిగూడెం,ఉప్పేరు,చీరవల్లి, రామసింగారం సెంటర్లలో ఉన్న 4 మోడల్ పాఠశాలల్లో 26 మంది టీచర్లకు గాను కేవలం 8 మంది టీచర్లతోనే పిల్లల చదువులు సాగుతున్నాయని తెలిపారు. కొన్ని చోట్ల ఒక్క టీచర్ తోనే పాఠశాల కొనసాగడం దయనీయమని దారయ్య అన్నారు. అంతేగాకుండా పాఠశాలల్లో వసతులు లేక పిల్లలు అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.కాగా ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత ఉండటంతో తమ పిల్లలను ప్రవేటు పాఠశాలలకు పంపడానికి మొగ్గు చూపుతున్నారని అన్నారు. విద్యాశాఖ తక్షణమే ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేసి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కూరాకుల.బాబూరావు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థులు

# స్కూల్ లో చేరికలు పూర్తి చేయాలి

### ఐ సి డి ఎస్ , ఎం ఈ ఓ అధికారులు సమన్వయం తో పనిచేయాలి: అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం జూన్ 25: మనం ప్రతినిధి** : అంగన్వాడి కేంద్రాలలో పూర్వపు ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలలో చేరి నమోదు అయ్యే విధంగా ఐసిడిఎస్, సిడిపివోలు ఎంఈఓలు పూర్తి సమన్వ యం వహించాలని జిల్లా మహేష్ కుమార్ ఆదేశించారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు మరియు విద్యా శాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అంగన్వాడీ నుండి ఒకటో తరగతిలో ప్రవేశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని దీనిలో భాగంగా అంగన్వాడీల నుండి ఒకటో తరగతి లో జాయిన్ అయ్యే ప్రతి ఒక్కరికి ఈ తల్లికి వందనం లబ్ధిని పొందేలా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉంద న్నారు. ఈ కేవైసీ పెండింగ్ అంశాలపై డి ఎల్ డి వో లు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వారికి లబ్ధిని చేకూర్చాలన్నారు అంగన్వాడీల నుండి బయట కు వెళ్లేవారు ప్రీస్కూల్ నుంచి ఒకటో తరగతిలో జాయిన్ అయ్యే వారిని సమగ్రంగా గుర్తిస్తూ హేతుబద్ధంగా లబ్ధిని అందించేందుకు ఇరు శాఖలు సమగ్ర డేటాను రూపొందిస్తూ కీలక భూమిక పోషించాలని సూచించారు. అంగన్వాడీల నుండి ప్రీ స్కూలు నుండి బయ టకు వెళ్లినవారు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు లేదా ఇతర జిల్లాలు రాష్ట్రాలకు వెళ్లి జాయిన్ అవుతు న్నారా అనే కోణంలో విశ్లేషించి సమగ్ర డేటాను రూపొం దించి సమర్పిం చాలని ఆదేశించారు. ఇప్పటివరకు రెండో తరగతి నుండి పదవ తరగతి వరకు తల్లికి వందనం నిధులు జమ అయ్యాయని. జూలై 1 నుండి ఒకటో తరగతి లో జాయిన్ అయిన వారికి తల్లికి వందనం లబ్ధిని ప్రభుత్వం అందించ నుందన్నారు ఈ లోపుగా అని ప్రక్రియలు పూర్తిచేసి అర్హత పొందిన




వారికి తల్లికి వందనం నిధులు జమ అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన తొమ్మిది కేటగిరీల పాఠశాలల నిర్వహణలో తరగతి గదుల సర్దుబాటు చర్య లను డీఈఓ సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఇఓ షేక్ సలీం భాష, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు జి సూర్య ప్రకాశం, సుబ్రహ్మణ్యం ఎంఈఓ లు సిడిపిఓలు పాల్గొన్నారు.

## పట్టణ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్ కు

# నేతలు కార్యకర్తల ఆత్మీయ సత్కారం

### జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిరోజ్ ఖాన్ ను అభినందించిన నేతలు కార్యకర్తలు

**జగ్గయ్యపేట జూన్ 25 మనం న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పఠాన్ ఫిరోజ్ ఖాన్ ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేతలు కార్యకర్తలు ఆత్మీయ సత్కారం నిర్వహించి అభినందనలు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్ఆర్ ఒకాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సిఫారసు మేరకు నూతనంగా నియమితులైన పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ని శాలువాతో సన్మానించి నేతలు కార్యకర్తలుఅభిమానులుశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణం లో పార్టీ బలోపేతానికి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఫిరోజ్ ఖాన్ తమ వంతు కృషి చేయాలని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కూటమి ప్రభుత్వం పై ఉన్న ప్రజా వ్యతిరేకతను ఎండగట్టి ప్రజలకు




వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజున్నీసా, షేక్ జుబేర్, పట్టణ యువజన విభాగా అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు షేక్ మున్నీహీరా, ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహా రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభు, పట్టణ మున్సిపల్ విభాగ అన్నెపాక మురళి, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, పట్టణ వాలంటీర్లు విభాగ అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, వీరితో పాటు బూడిద నరసింహారావు, పసుపులేటి సత్య శ్రీనివాస్, నంబూరు రవి, జావాజి నరసింహారావు,



గుడపాటి శేషయ్య, మండల శ్రీనివాస్ గౌడ్, మాతంగి నాగబాబు, బండి రాజు, మెట్టు ఏడుకొండలు, ఉప్పెల్లి పెంటయ్య, వేముల విజయ్, గుంజ ఆశీర్వాదం, పానుగంటి నాయుడు, బజార్ సాయి, షేక్ షావుద్దీన్, కాకనబోయిన నాగరాజు, గద్దం రామకృష్ణ, అమ్మనబోయిన గోపి, మోరే దుర్గాప్రసాద్, పాతకోటి ఉదయభాను, దొంగల రాంబాబు, గొర్రెపాటి బుల్లయ్య, షేక్ దాదాసాహెబ్, గుడిమెట్ల శంకర్, మెండెం రామారావు, కరిసే ఇజ్రాయిల్, మన్నె అప్పారావు, దర్శి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన సైదులు, చేని రాంబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే టికెట్ తనిఖీ పనితీరుపై సమీక్ష






**గాంధీనగర్ జూన్ 25 మనం న్యూస్ :** డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి నేతృత్వంలో విజయవాడలోని డీఆర్ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం టికెట్ తనిఖీ సిబ్బంది సమగ్ర పనితీరు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ అంతటా ఉన్న స్క్వాడ్ ఇన్‌ఛార్జ్‌లు, సౌకర్యాల పర్యవేక్షకులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సీనియర్ డీసీఎం మాట్లాడుతూ, భారతీయ రైల్వేల ఇమేజ్, కార్యాచరణ సమగ్రతను నిలబెట్టడంలో టికెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్స్ (టీటీఈలు) కీలక పాత్ర పోషిస్తారని నొక్కి చెప్పారు. “టీటీఈలు భారతీయ రైల్వేల ముఖం. మీ వృత్తి నైపుణ్యం, ప్రవర్తన, శ్రద్ధ సంస్థపై నేరుగా ప్రతిబింబిస్తాయి” అని ఆయన వ్యాఖ్యానించారు. సిబ్బంది తమ విధుల్లో జాగ్రత్తగా ఉండాలని, రాయితీ కోటా దుర్వినియోగం, టికెట్ పేరు మార్పు లేదా ఐడీ కార్డులు అందుబాటులో లేకపోవడం వంటి కేసులను అదుపు చేయకుండా చూసుకోవాలని ఆయన కోరారు. రోజువారీ పనిలో అప్రమత్తత, సమగ్ర ధృవీకరణ ముఖ్యమైన అంశాలుగా గుర్తించబడ్డాయి. పనితీరు లోపాలను సమీక్షించడానికి, అంతరాలను గుర్తించడానికి, ఆచరణాత్మక మెరుగుదలలను సూచించడానికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడింది. సిబ్బంది ఈ రంగంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, ఫిర్యాదులను పంచుకోవడంతో బహిరంగ సంభాషణను ప్రోత్సహించారు. ప్రయాణీకులకు సంబంధించిన సమస్యలతో పాటు వ్యక్తిగత, వృత్తిపరమైన ఆందోళనలను వెంటనే, సానుభూతితో పరిష్కరిస్తామని సీనియర్ డీసీఎం హామీ ఇచ్చారు. పూర్తి ఏకరీతి క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు, వ్యక్తిగత, ప్రజా ప్రవర్తనలో టిటిఇలు రోల్ మోడల్‌గా ఉండాలని కోరారు. “వృత్తివాదం మన ముఖ్య లక్షణంగా ఉండాలి. ప్రయాణీకులకు సానుకూల అనుభవాన్ని నిర్ధారించడంలో మీలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషిస్తారు” అని ఆయన అన్నారు. 2025 ఏప్రిల్, మే నెలలకు అత్యుత్తమ ప్రదర్శనకారులను సత్కరించడంతో సెషన్ ఘనంగా ముగిసింది. వారి అంకితభావం, సేవకు గుర్తింపుగా ఉత్తమ పనితీరు కనబరిచిన టిటిఇలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విజయవాడ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ బివిఎన్ఎస్ రవి ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నుస్రత్ ఎం మాండ్రూప్కర్ 30 మంది సిబ్బందితో కలిసి ఈ సమావేశానికి హాజరయ్యారు.

## విద్యార్థులకు విద్య సామగ్రి పంపిణీ

**పాలకొల్లు,జూన్ 26,మనం ప్రతి నిధి :** పాలకొల్లు పట్టణ పరిధిలో గల క్లస్టర్ స్కూల్ బి ఆర్ యం వి క్లస్టర్ హైస్కూల్ చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి సౌజన్యంతో క్లస్టర్ పాఠశాలలో ఉన్న పది ప్రైమరీ స్కూలుకు ఆమె పలకలు. పెన్సిల్. పెన్స్. స్కేల్స్. చాక్ మార్. ఎరేజర్ మొదలైన విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సెక్రటరీ రాయపూడి భవానీప్రసాద్. రాజ్ కుమార్. ఇతర ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 50,001/- విరాళం



**మనం న్యూస్:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్య దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలంగా భావించి తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు ప్రతిరోజు వేల సంఖ్యలో వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని దేవస్థానం వారు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం లో అన్నప్రసాదాలు స్వీకరించడం జరుగుతుంది. అదే క్రమంలో బుధవారం రాజమండ్రి వాస్తవ్యులు జ్యోత్సలా సుబ్బలక్ష్మి, వెంకట భాస్కరకాంత్ వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని, ప్రసాదాలు స్వీకరించిన అనంతరం వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 50,001/-రూపాయలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

## వాడపల్లికి వెళ్ళు భక్తులకు ఆర్.టీ. సీ వారిచే అదనపు బస్సులు

### ప్రతి పది నిముషాలు కు వాడపల్లి కి బస్సు

అమలాపురం జూన్ 25 మనం ప్రతినిధి : ప్రతీ శనివారం వాడపల్లికి కోనసీమ జిల్లాలోని అమలాపురం, రావులపాలెం మరియు చుట్టుప్రక్కల గ్రామాల నుండి, అంతేకాకుండా దూరప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏ పి ఎస్ ఆర్ టి సి, కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల నుండి 22 ప్రత్యేక బస్సు సర్వీసుల తోపాటు,



ఇవే కాకుండా రావులపాలెం నుండి వాడపల్లి కి మాత్రమే 8 బస్సులతో,104 ట్రిపులతో ప్రతీ 15 నిమిషాలకు మరియు ఇతర జిల్లాల నుండి వచ్చు బస్సులతో కలిపి సుమారుగా 96 బస్సులు ఆపరేట్ చేయుట జరుగుచున్నది. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి. శ్రీనివాస రావు వారి సూచన మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం రావులపాలెం నుండి వాడపల్లికి ప్రతీ 10 నిమిషాలకు బస్సు ఉండే రీతిన మరిన్ని అదనపు బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని కాబట్టి ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్ని ఆశ్రయించకుండా , ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్ టి పి రాఘవ కుమార్ తెలియజేశారు.

## కార్మిక హక్కులపై వేటు



**కుక్కునూరు, జూన్ 25 ( మనం న్యూస్):** కార్మిక హక్కులపై దాడి చేస్తున్న కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ బాటలో రాష్ట్రప్రభుత్వం నడవడం సిగ్గు చేటని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. - స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసారన్నారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో 8 గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. వాస్తవానికి ఓపరైం అన్నది కార్మికుల ఇష్టప్రకారం చేయాల్సిన అదనపు పనని కానీ, ఆచరణలో దానిని యాజమాన్యాల ఇష్టంగా కార్మికుల పాలిట నిర్బందంగా మార్చేశారని అన్నారు. మహిళలకు కూడా నైట్ షిప్పుల భారాన్ని తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పిల్లలు ఉండే మహిళలకు రాత్రిపూట ఎటువంటి ఏర్పాట్లు చేస్తారన్నది చెప్పలేదని,రాత్రిపూట పని మహిళలకు తప్పనిసరా.. లేక వారి ఇష్టప్రకారం నుమతిస్తారా అనే విషయంలో కూడా ఎటువంటి స్పష్టతను మంత్రివర్గం ఇవ్వలేదన్నారు. మహిళా సాధికారతతో ముడిపెట్టి ఈ నైట్ డ్యూటీ నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించడం గమనార్హమన్నారు. చట్టాలను పరిరక్షించడానికి బదులుగా చట్టాల్ని ఉల్లంఘిస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రతిఒక్కరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన కోరారు.

## మున్సిపల్ పార్కులో వాష్ రూమ్ ల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన వైస్ చైర్మన్ ప్రభాకర్

**జగ్గయ్యపేట జూన్ 25 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మున్సిపాలిటీకి ఉన్న మున్సిపల్ పార్కులో వాకర్స్ కు ఇబ్బందికరంగా మారిన వాష్ రూమ్స్ సమస్యను మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ పార్కులో వాకర్స్ కోసం ఏర్పాటుచేసిన వాష్ రూమ్స్




దుర్వాసన వస్తుండటంతో వాకింగ్ చేయడం ఇబ్బందికరంగా మారిందని పలువురు వాకర్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై స్పందించిన వైస్ చైర్మన్ ప్రభాకర్ అప్పటికప్పుడు మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు కు ఫోన్ చేసి పిలిపించారు. వాష్ రూమ్స్ నుంచి వస్తున్న దుర్వాసనను కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అలానే మున్సిపల్ గేటు బయట ఉన్న టాయిలెట్స్ కూడా శుభ్రంగా లేకపోవడం గేటు దగ్గర పార్కు లోపల పెరిగి నా పిచ్చి మొక్క లు పెరిగి ఉండటాన్ని కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రావెల్ను ఏర్పాటు చేయాలని కమిషనర్ వెంకట కృష్ణారావును వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత కాశి కిషోర్ పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ బదిలీ



**కాట్రేనికోన జూన్ 25 మనం న్యూస్ :** కాట్రేనికోన మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కంచుస్తంభం శ్రీనివాస్ బదిలీ అయ్యారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ పై వెళుతున్నట్లు ఆయన తెలిపారు. దీనితో ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీ అయ్యింది. బదిలీ లు, పదోన్నతలు జరుగుతున్న దృశ్యా ఈ పోస్ట్ భర్తీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మధ్యకాలం లో ఖాళీగా ఉన్న టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ లు భర్తీ కావడం జరిగింది. ఇంతలో సీనియర్ అసిస్టెంట్ బదిలీ కావడం జరిగింది.

## పేడ షాపులకి పాలు యజమానులకి కాట్రేనికోనలో బెంబేలెత్తిస్తున్న ఆవులు,అబోతులు

**కాట్రేనికోన జూన్ 25 మనం న్యూస్ :** కాట్రేనికోన పంచాయతీ పరిధిలో ఆవులు, ఆబోతుల సంచారం ఎక్కువగా ఉంది. ఆర్ అండ్ బి రోడ్డుపై నిత్యం సంచరిస్తూ ప్రయాణికులను హడాలెత్తిస్తున్నాయి. పలు సందర్భాల్లో ఆ బూతులు వల్ల పలువురు గాయపడ్డ సంఘటనలు కాట్రేనికోనలో జరిగాయి. యజమానులు పాలు తీసుకుని వాటిని రోడ్లపై వదిలేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపుల్లోకి ఈ ఆవులు చొరబడుతున్నాయి. పేడ మూత్రం పోస్తున్నాయి. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని బాధిత షాపుల యజమానులు అంటున్నారు. ఆవులను స్వాధీనం చేసుకుని వాటిని కరవాక వంటి అటవీ ప్రాంతానికి తరలించాలని కాట్రేనికోన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్రమంత్రి, పవన్ కళ్యాణ్ ల పర్యటన ఏర్పాట్లు పరిశీలన

## మంత్రి కందుల దుర్గేష్



మనం న్యూస్: అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, ఆధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ల అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా ప్రజలు ఎంతో పోరాట పటిమ సాధించుకొని అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం గోదావరి జిల్లా కే కాక కడియం లంక, హెవలాక్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనుసంధానిస్తూ బ్రిడ్జి లంక పైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కడియాపు లంక నర్సరీలను ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దటం జరుగుతుందని అన్నారు. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి డిపిఆర్ నివేదిక తయారు చేసుకొని కేంద్ర మంత్రివర్యులు గజేంద్ర సింగ్ షెకావత్ అనుమతితో సుమారు రూ.94 కోట్ల 44 లక్షల నిధుల అంచన వ్యయం తో అఖండ గోదావరి ప్రాజెక్ట్, గోదావరి పరివాహక ప్రాంతాల అభివృద్ధి కి శ్రీకారం చుట్టటం జరిగిందని ఆయన అన్నారు. ఎంతోమంది ఆలోచనలు, ఆచరణలు అంది పుచ్చుకొని కార్యరూపం దాల్చిందని అన్నారు. జూన్ 26వ తేదీ అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందదరేశ్వరి ఆధ్వర్యంలో సంయుక్తంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు . అనంతరం బొమ్మూరు సెంటర్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అకాడమీ కి కూడా శంకుస్థాపన చేస్తారు. ఇది పూర్తిగా ప్రజల సంక్షేమ కార్యక్రమం అని ఆయన అన్నారు. రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ అయిన అఖండ గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు నేడు కూటమి ప్రభుత్వం ద్వారా సహకారం అవుతుందని తెలిపారు. హెవెలాక్ బ్రిడ్జి పునర్నిర్మాణం, పుష్కర గట్ల అభివృద్ధి అన్ని రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయడమే కాకుండా , భవిష్యత్తులో టూరిజం హబ్ గా రూపుదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, పూనుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్టుని అమలు చేయటం గోదావరి జిల్లా ప్రజలకి ఎంతో ఆనందాన్ని ఇస్తున్న విషయం అన్నారు. టూరిజం హబ్ గా అభివృద్ధి అనంతరం అనేక ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. పర్యటక రంగంలో తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలను అనుసంధానం చేయు నిర్మాణానికి పూనుకున్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఔన్నత్యానికి ఈ సందర్భం నిదర్శనమని ఆయన అన్నారు. టెక్నాలజీ పరంగా అన్ని జాగ్రత్తలు తోనే ప్రాజెక్టు నిర్మాణం పట్టిష్టంగా పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. నగరంలో మురికి నీరు కలుషితం కాకుండా అమృత సరోవర్ అనే పథకంతో మూడు కోట్ల రూపాయలతో ప్రాజెక్టు చేపట్ట వలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, రెవెన్యూ, పోలీసు, ఆర్ ఎమ్ సి, పర్యాటక, తదితర శాఖల అధికారులతో కూడి పరిశీలించారు.

# ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'

- ఎమర్జెన్సీని ఎదిరించి ప్రజాస్వామ్యం నిలిచింది
- నాడు జనతాపార్టీ విజయానికి, 2019-2024 మధ్యకాల పరిస్థితులను ఎదుర్కొన్న నేటి కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన సారూపత్య ఉంది
- గత ప్రభుత్వ దుర్మార్గ పాలన నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన నాయకుడు సీఎం చంద్రనాయుడు
- విజయవాడలో జరిగిన "సంవిధాన్ హత్యా దివాస్" 2025 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి






**విజయవాడ జూన్ 25 మనం ప్రతినిధి:** ప్రజాస్వామ్యానికి చీకటియుగంగా నిలిచిన 'ఎమర్జెన్సీ'కి నేటితో 50 ఏళ్లని,ఎమర్జెన్సీని ఎదిరించి ప్రజాస్వామ్యం నిలిచిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం భాష సాంస్కృతిక శాఖ మరియు ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన "సంవిధాన్ హత్యా దివాస్" 2025 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యానికి చీకటిరోజు.. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అనే నినాదంతో ప్రారంభమైన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించి 50 సంవత్సరాలు కావడంతో నాటి దుర్భర పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీ కాలం భారత రాజ్యాంగ అమలుకు, రాజ్యాంగ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించిందన్నారు. నాడు ఎమర్జెన్సీని ఎదుర్కొని , నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో బలమైన ప్రజా ఉద్యమం ప్రారంభమైందని, ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు జనతాపార్టీ చేసిన కృషిని, పోరాటాన్ని, ప్రజాస్వామ్య చరిత్రలో కీలక మలుపుగా నిలిచిన 1977 ఎన్నికల్లో జనతాపార్టీ విజయాన్ని మంత్రి దుర్గేష్ కళ్లకు కట్టినట్లుగా వివరించారు. ఈ సందర్భంగా నాటి జనతాపార్టీ విజయానికి, 2019-2024 మధ్యకాల పరిస్థితులను ఎదుర్కొన్న నేటి కూటమి ప్రభుత్వానికి ఉన్న సారూపత్యను స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భవిష్యత్తు ఏ రకంగా ఉండకూడదో అనే అంశంపై ఆలోచించి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమమే సంవిధాన్ హత్యా దివాస్ అన్నారు. నాటి ప్రధానమంత్రి ఎమర్జెన్సీ ప్రకటించడానికి కారణాలు ఏవైనప్పటికీ అధికారకాంక్షతో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనబెట్టి తానే అధికురాలు అనే భావనతో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేయడానికి కారణమయ్యారని నేపథ్యాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. నాడు దుర్మార్గ విధానాలు అవలంభించి ప్రతిపక్ష నేతల గొంతు నులిమేశారని ఆరోపించారు. అన్యాయం అని ఎవరైనా ప్రకటిస్తే వారిని జైల్లో బంధించడం, కనీసం కోర్టుల ద్వారా ఇది తప్పు అని నిర్ధారించుకునే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేశారు.ఎవరైనా కేసు పెడితే వెంటనే అరెస్ట్ చేసే పరిస్థితులు కల్పించారన్నారు. న్యాయం కోసం కోర్టులకు వెళ్లకుండా చేశారన్నారు. పత్రికా స్వేచ్ఛను సైతం సంపూర్ణంగా నాశనం చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఎమర్జెన్సీని ప్రకటించిన సమయంలో పత్రికా ఆఫీసులకు కరెంట్ కోతలు విధించారన్నారు. నాడు ఇండియన్ ఎక్స్ ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా లాంటి ఆంగ్ల పత్రికలు తమ సంపాదకీయాల ద్వారా ఎమర్జెన్సీని ప్రజాస్వామ్య సంస్మరణ దినోత్సవంగా వర్ణించారని వెల్లడించారు. నాడు జరిగిన అన్యాయాలు, అక్రమాలు, ప్రజల్లో భయాందోళనలు కలిగిన ఘటనలు తరుచూ పుస్తకాల్లో చదువుతూనే ఉంటున్నామన్నారు. అప్పట్లో మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ ను సైతం మెయింటెనెన్స్ ఆఫ్ ఇందిరా సంజయ్ యాక్ట్ గా చెప్పేవాళ్లని గుర్తుచేశారు.ఎమర్జెన్సీ వల్ల యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ క్రమంలో ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలన్న ఆలోచనతో, ప్రజాస్వామ్యంపై అచంచలమైన విశ్వాసం కలిగిన ప్రతి ఒక్కరూ జనతా పార్టీగా సమీకరించబడి, వీరోచిత ఉద్యమాలు చేసి 1977లో అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారన్నారు. తద్వారా దేశానికి ప్రత్యేక ప్రతిపత్తిని,ఒరవడిని జనతాపార్టీ కల్పించిందన్నారు. అలాంటి అధికారకాంక్షతో చేసే పనిని ఏపీలో 2019-24 మధ్య కాలంలో చూశామన్నారు. ప్రతిపక్షనాయకుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడిని 53 రోజులు జైల్లో పెట్టి గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిన తీరును చూశామన్నారు. ఆ సందర్భంలోనే ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవాలని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య విధానాలు రాష్ట్రంలో ముందుకు వెళ్లాలన్న సత్సంకల్పంతో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా ఏర్పడే చారిత్రాత్మక నిర్ణయానికి బీజం పడిందన్నారు.. నాడు ఎలాగైతే వివిధ రాజకీయ విధానాలున్న అన్ని పార్టీలు కలిసి జనతాపార్టీగా సమీకరించడి అధికారంలోకి వచ్చాయో నేడు అదే తరహాలో బీజేపీ, జనసేన, టీడీపీలు కలిసి కూటమిగా ఏర్పడి అరాచక పాలనకు చెక్ పెట్టి ప్రజాస్వామ్యపాలనకు నాంది పలికిందన్నారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగినప్పుడు దాన్ని నిలబెట్టేందుకు చేసిన పోరాట ఫలితమే 2024 ఎన్నికలు, అనంతరం వచ్చిన విజయం అని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్య విలువలపట్ల అచంచల విశ్వాసం గల నాయకులుగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విధానాలను అవలంబిస్తూ, ప్రజాస్వామ్య విధానానికి నిలువెత్తు నిదర్శనంగా సీఎం చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని తెలిపారు. తాను సీఎం చంద్రబాబునాయుడును గడిచిన సంవత్సరకాలంగా 26 కేబినెట్ సమావేశాలు, అనేక ఎస్ఐపీబీ సమావేశాల్లో దగ్గరగా చూశానని, ఆయన నాయకత్వ పటిమ ఏంటో అర్థమైందన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్యపాలను ఎలా చేయాలో తరుచూ దిశానిర్దేశం చేస్తారన్నారు.రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్య విధానాల్లోనే ముందుకు వెళ్లాలనడానికి నిలువెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబునాయుడు అని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రజాస్వామ్యం పట్ల చంద్రబాబునాయుడికి అమోఘమైన నిబద్ధత ఉందన్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ పరిణితి, రాజకీయ విధానాలను చూసి చాలా నేర్చుకోవచ్చన్నారు. ఎవరైనా తనను ఎంత రెచ్చగొట్టడానికి ప్రయత్నించినా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి హద్దు మీరి మాట్లాడని నేత చంద్రబాబునాయుడు అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా నేటి యువత గతంలో జరిగిన తప్పులు తెలుసుకొని సమాజం మార్పుకోసం సుశిక్షితులైన సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# కరివేపాకులను రోజూ ఇలా తినండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!

కరివేపాకులను మనం నిత్యం పలు రకాల వంటల్లో వేస్తుంటాం. వంటకాల్లో వచ్చే కరివేపాకులను దాదాపుగా చాలా మంది తినరు. పడేస్తుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం చూస్తే కరివేపాకు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. కరివేపాకును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీని రుచి కారణంగా చాలా మంది దీన్ని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఇది అందించే ప్రయోజనాల గురించి తెలిస్తే మాత్రం ఈ ఆకులను తినకుండా విడిచిపెట్టలేరు. కరివేపాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తినవచ్చు. లేదా కరివేపాకుల రసాన్ని రోజూ నీటిలో కలిపి తాగవచ్చు. ఉదయం పరగడుపునే గుప్పెడు కరివేపాకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. ఇలా కరివేపాకులను ఏ రకంగా తీసుకున్నా కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**గ్యాస్ నుంచి విముక్తి..**

కరివేపాకుల్లో ఆల్కలాయిడ్స్, మహానింబిన్, ముర్రాయనోల్, గ్లైకోసైడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు తదితర శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే విటమిన్లు ఎ, బి, సి, ఇ కూడా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉన్న ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకులను తినడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్ లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం, వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

**డయాబెటిస్ అదుపులో..**

కరివేపాకులలో యాంటీ హైపర్ గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. అంటే ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయన్నమాట. కరివేపాకులను తింటుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కరివేపాకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. రోజూ కరివేపాకులను పరగడుపునే తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. కరివేపాకులలో ఉండే ఫైటో స్టెరాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**శిరోజాల సంరక్షణ..**

కరివేపాకులను తింటున్నా లేదా నేరుగా జుట్టుకు హెయిర్ ప్యాక్‌లా అప్లై చేస్తున్నా శిరోజాలు రాలడం తగ్గిపోతుంది. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగి దృఢంగా మారుతుంది. అయితే హెయిర్ ప్యాక్‌లా వాడితే చుండ్రు సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. సహజసిద్ధమైన నిగారింపు శిరోజాలకు వస్తుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం తగ్గుతుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల శరీరంలోని కొవ్వు మంచు గడ్డలా కరిగిపోతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు లేదా బరువు నియంత్రణలో ఉండాలి అనుకునే వారు రోజూ కరివేపాకులను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇలా కరివేపాకులను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

